

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు: అంతర్జాతీయ హెపటైటిస్ డే సందర్భంగా నారాయణ హాస్పిటల్ , ది నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామెర్లు వ్యాధులపై హెల్త్ టాక్, ఉచిత వైద్య శిబిరాన్ని నగరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యులు డాక్టర్ ఎం.జి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగా మారుతుం దన్నారు. అనంతరం ది నెల్లూరు క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు తాతా వెంకట కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ హెపటైటిస్ డే సందర్భంగా నారాయణ హాస్పిటల్ వారు తమ అసోసియేషన్ లో వైద్య శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో ది నెల్లూరు క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, నారాయణ హాస్పిటల్ పబ్లిక్ రిలేషన్స్ మార్కెటింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మత సామరస్యానికి ప్రతీక 'రొట్టె'ల పండుగ..!

◆నేటి నుంచి ఐదు రోజులు
◆పటిష్ట ఏర్పాట్లు, అడుగడుగునా నిఘా
◆రాజకీయ దుమారం

నెల్లూరు రొట్టెల పండుగ దేశ, విదేశాల్లో ఎంతో ప్రతిష్టాత్మకమైంది.. కుల, మతాలకు అతీతంగా మతసామరస్యాన్నికి ప్రతీకగా సాగే ఈ పండుగకు నెల్లూరు బారాషాహిద్ దర్గా, స్వర్ణాల చెరువు ముస్తాబైంది. నేటి నుంచి ఐదు రోజులు జరిగే ఈ పండుగకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. కలెక్టర్, ఎస్పి, మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. గతేడాది సర్వంతానై అంగరంగ వైభవంగా నిర్వహించిన నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రస్తుతం నామ మాత్రపు పాత్ర నిర్వహిసు న్నారు. స్థానిక ఎంఎల్ఎ నాయకత్వంలో సాగాల్సిన ఈ పండుగకు రాజకీయ రంగు పులు ముకుంది. నెల్లూరు రూరల్ వైసిపి ఇన్‌ఛార్జ్, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పర్య వేక్షిస్తు న్నారు. అధికారులు అటు, ఇటు మాట్లా డకుండా తమ పని తాము చేసుకు పోతున్నారు. ఐదు రోజుల జరిగే ఈ పండు గలో సుమారు 15నుంచి 20 లక్షల మంది హాజరు కాను న్నారు.

విద్యుత్ దీపాలంకరణతో బారాషాహిద్ దర్గా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మత సామరస్యానికి ప్రతీక నెల్లూరు బారాషాహిద్ రొట్టెల పండగ. ప్రపంచ వ్యాపితంగా పర్య టిస్తూ జిల్లాలోని కొడవలూరు వద్ద జరిగిన భీకర యుద్ధంలో 12 మంది యుద్ధ వీరులు మృతిచెందారు. వారి తలలు, మొండాలను వేరు వేశారు. గుర్రాలపై మొండాలను వేయడంతో అవి నెల్లూరు చెరువు వద్దకు వచ్చి నిలిచాయి. ఆనాటి రాజు భార్య కలలో 12 మంది మృతవీరులు మృతదేహాలు అక్కడున్నాయని, వాటిని దహనసంస్కారాలు వేసి, గౌరవిస్తే మంచి జరుగుతుందని తెలిపినట్లు రికార్డులు చెబు తున్నాయి. అందుకు అనుగుణంగా 12 మంది మొండాలను స్వర్ణాల చెరువు వద్ద సమాధి చేశారు. అక్కడే బారా (12) షాహిద్ దర్గాగా పేరు వచ్చింది. అప్పటి నుంచి అనేక మంది ప్రజలు ఈ ప్రాంతానికి వచ్చి వెళుతున్నారు. ఇదేదో ఒక కులం, మతం, ప్రాంతానికి సంబందం లేకుండా హిందూ, ముస్లిం, సిక్కులు, క్రిస్టియన్లు, జైనులతోపాటు అన్ని కులాలకు సంబందించి భక్తులు వచ్చి వెళుతుంటారు. దశాబ్దాలుగా ఈ పండుగ జరుగుతున్నా గత 50 సంవత్సరాల నుంచి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. రాజ కీయ పార్టీలు, ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయింపులు చేస్తుం డడంతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేసి, అనేక మౌలిక సదుపాయాలు కల్పించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రత్యేక గాట్స్, ట్యాంక్ బండ్, మరుగుదొడ్లు, రోడ్లు, ఆర్చీలు వంటి ఏర్పాట్లు చేశారు. వైసిపి ప్రభు త్వంలో ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కొంత నిధులు తీసుకొచ్చి ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం ఎంత మంది భక్తులు వచ్చినా అందుకు తగినట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతేడాది మూడ్రోజులు జరిపే ఈ పండుగను ప్రస్తుతం ఐదు రోజులకు పొడిగించారు. నేటి నుంచి రెండో తేదీ వరకు జరగనున్నాయి. ఇక్కడకు వచ్చే భక్తులు మొక్కులు మొక్కుకొంటే అది నెరవేరితే మళ్లీ అదే రొట్టెను తీసుకొచ్చిన స్వర్ణాల చెరువులో స్నానం చేసి విడిచి పెడతారు. ఇందులో ప్రధానంగా వివాహం, పెళ్లి, గృహనిర్మాణం, ఉద్యోగం, విదేశ ప్రయాణం, ఇలా అన్ని తీరుతాయని విశ్వసిస్తారు. ప్రతేడాది భక్తుల సంఖ్య భారీగా పెరుగుతుంది. రొట్టెల పండుగ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ నిబంధనలు విధించారు. అడుగడుగునా పోలీసుల నిఘా పెట్టారు. పెద్ద ఎత్తున సిసి కెమెరాలు ఏర్పాట్లు చేశారు. నెల్లూరు నగరంలో రూట్ మ్యాప్‌లు ఏర్పాటు చేస్తూ, ఫ్లెక్సీలు పెట్టారు. పోలీసులు అదనపు సిబ్బందిని కేటాయించారు. నేటి నుంచి రొట్టెల పండుగ అధికారికంగా నిర్వహిస్తున్నా రెండు రోజులు నుంచి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది.

రొట్టెల పండుగలో రాజకీయ రగడ..!

మతసామరస్యానికి ప్రతీక రొట్టెల పండుగతో దేశవ్యాపితంగా ప్రాధాన్యత ఉంది. దేశ, విదేశాలతో పాటు, ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలొస్తారు. తమిళ నాడు, కర్ణాటక, తెలంగాణాతో పాటు పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, వంటి దేశాల నుంచి ఇక్కడకు వస్తారు. అధికారపార్టీ నేతలు, ఎంఎల్ఎలు, అధికారులు దీనిని పర్యవేక్షిస్తారు. గతేడాది నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తులంతా ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదికారులు, స్థానిక ఎంఎల్ఎ పర్యవేక్షణలో సాగింది. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి టిడిపిలోకి వెళ్లడంతో బారాషాహిద్ దర్గా కమిటీ ఏర్పాట్లు నుంచి స్థానికంగా అన్ని విషయాల్లోనూ ఎంఎల్ఎ ప్రాధాన్యత లేకుండా చేస్తున్నారు. నెల్లూరు ఎంపి, నెల్లూరు రూరల్ వైసిపి ఇన్‌ఛార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆయన అనుచరగణం అంతా తానై వ్యవహరిస్తుంది. అధికారులు, నేతల మధ్య సమన్వయ లోపం కనిపి స్తోంది. ఎవరికి వారే అన్నట్లు సాగుతోంది. ఇలాంటి సమయంలో పండుగ ఎలా సాగుతుంది. కలెక్టర్ ఎం. హరినారాయణన్, ఎస్పి డాక్టర్ టి.తిరుమలేశ్వరరెడ్డి, మున్సి పల్ కమిషనర్ తమ పనులు తాము చేసుకు పోతున్నారు. ప్రభుత్వం పండుగ నిర్వాహణ కోసం రూ.2.80 కోట్లు విడుదల చేసినట్లు తెలిసింది.

నారాయణలో కాలేయ వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు: నారాయణ మెడికల్ కళాశాల వైద్యశాలలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాలేయ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నారాయణ వైద్యశాల గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు డాక్టర్ ఎం.జి శ్రీనివాస్, డాక్టర్ ద్వారకా నాథ్‌లు పాల్గొని కాలేయ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ వైరల్ హెపటైటిస్ వ్యాధి లక్షణాలు బైటపడేందుకు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుందన్నారు. చలిజ్వరం, తలనొప్పి, తీవ్రమైన ఒళ్లునొప్పులు, వికారంగా ఉండటం, విరేచనాలు కావటం, ఆకలి తగ్గిపోవటం తోపాటు మూత్రం పసుపు వర్ణంలో పోయటం, కళ్లు, నాలుక , చేతులు, కాళ్ల గోర్లు కూడా పచ్చగా మారుతా యన్నారు. కాలేయ భాగం చిన్నపాటి నొప్పితో ప్రారంభమై తీవ్రతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో నారా యణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీనివాసుల రెడ్డి, హాస్పిటల్ మెడికల్ సూపరింటెం డెంట్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి, అడిషనల్ మెడికల్ సూపరింటెం డెంట్ డాక్టర్ ఆర్. హరీష్ , ఆపరేషన్స్ హెడ్ రామారావు , డి.జి.ఎం ఎ.సి శేఖర్ రెడ్డి , ప్రభాకర్, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు: హెపటైటిస్ వ్యాధి ప్రాణాంతకమైనదని, దాని పట్ల నిర్లక్ష్యం తగదని నారాయణ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వి.ద్వారకనాథ్ రెడ్డి పేర్కొన్నారు. నారాయణ హాస్పిటల్‌లో సి.పి అండ్ పి.హెచ్.పి.డబ్ల్యు.ఎ సభ్యు లకు శుక్రవారం హెపటైటిస్ డే సందర్భంగా అవగాహన కల్పించారు. డాక్టర్ ద్వారకా నాథ్ రెడ్డి మాట్లాడుతూ వ్యాధిపై నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లు తుందన్నారు. (అనంతరం పి.హెచ్.పి నాయకులు డా.ద్వారాకనాథ్ రెడ్డి కి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డా.బి. హరి ప్రసాద్ రెడ్డి, జి.ఎం. వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, డి.జి.ఎం అలిమిలి చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఆటోస్టాండ్‌ను తొలగించడం దుర్మార్గం

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పరిధిలో సిఐటియు ఆధ్వర్యంలో గడిచిన 40 సంవత్సరాల నుంచి ఉన్న ఆటో స్టాండ్‌ను కార్పొరేషన్ అధికారులు తొలగించడం దుర్మార్గమంటూ ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ పేర్కొంది. శుక్రవారం నగరంలోని సర్వోదయ కళాశాల, ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంతం నుంచి గాంధీబొమ్మ వరకు ఆటో కార్మిక సంఘం ,సిఐటియు నగర కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ స్థాయిలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ నగర కార్పొరేషన్ పరిధిలో సిఐటియు ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాల నుండి ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేసుకొని ఆటో కార్మికులు జీవనం సాగిస్తున్నా న్నారు. నగర శాసనసభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ ప్రోత్సాహంతో కమిషనర్ వికాస్ మర్మత్ కార్పొరేషన్ అధికారుల సహాయంతో కార్మిక సంఘం సిఐటియు దిమ్మెను ధ్వంసం చేయడం దారుణమన్నారు. ఉన్నత విద్యనభ్యసించినప్పటికీ ఉద్యోగాలు రాకపోవడంతో తమ కుటుంబ పోషణకోసం ఆటో నడుపుకుంటూ కార్పొరేషన్ పరిధిలో దాదాపుగా 100 ఆటో స్టాండ్లు ఆటో కార్మికులు ఏర్పాటు చేసుకొని వందలాది మంది ఆటో కార్మికులు బ్రతుకు జీవనం కొనసాగిస్తున్నారు. అనేక ప్రభుత్వాలకు, కలెక్టర్లకు, మునిసిపల్ అధికారులకు ఆటో కార్మికులకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా వినతిపత్రాలు అందజేసి కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. నగర ఎంఎల్ఎ అనిల్ కుమార్ కేవలం సిఐటియు ఆటో స్టాండ్లను లక్ష్యంగా పెట్టుకొని వాటిని తొలగించి వాటి స్థానాల్లో వైసిపి ఆటో స్టాండ్లు ఏర్పాటు చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు, ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ కొండ ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రజలకు, ఆటో కార్మికులతో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు తీసుకొని అమలు చేయాలని, గతంలో ఇదే విధంగా జిల్లాలో పనిచేసి వెళ్ళిన అధికారులు చేసి ఉన్నారన్నారు. ఆటో కార్మికులపై ఆటో స్టాండ్ లపై ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఇలాంటి ఘటనలు పునరావతం అయితే జిల్లాలో ఉండేటువంటి కార్మిక వర్గాన్ని సమీకరించి భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సంపత్, ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజా, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంసన్, సుధాకర్, నగర నాగూర్ , పెంచలయ్య ఆటో కార్మిక సంఘం నాయకులు పి.మురళి, సిహెచ్ వెంగయ్య , ఎస్ సురేష్ పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అని, అటువంటి వ్యక్తి పాలనలో నేడు కార్పొరేట్ స్కూల్స్ కు మిన్నగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని డిఆర్ ఉత్తమ్ హోటల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాగార్జున మాట్లాడుతూ, పేదబడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అర్హతే ప్రామాణికంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు.

మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

వ్యవసాయాన్ని జగన్ దండగ చేశారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: వ్యవసాయాన్ని సిఎం జగన్మోహన్‌రెడ్డి దండగ చేశారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయం దండగా మారిందని, ఓ వైపు పెరిగిన సాగు ఖర్చులు, మరో వైపు తగ్గిన దిగుబడి, అదేవిధంగా పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక, రైతులు అప్పులు పాలై విలవిలలాడుతున్నారని విమర్శించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కానీ,అంతకు ముందు ఉన్న ప్రభుత్వాలు రైతుల కోసం ప్రవేశ పెట్టిన అనేక పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అమలు అయిన పావలా వడ్డీ, బిందు సేద్యం,రైతు రథం, భూసార పరీక్షలు, ,రైతు బంధు లాంటి పథకాలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రైతులకు పంట రుణాల పై లక్ష వరకూ సున్నా వడ్డీ, లక్ష నుంచి మూడు లక్షల వరకూ పావలా వడ్డీ అమలు చేసిందన్నారు.వైసిపి ప్రభుత్వం కేవలం లక్ష రూపాయల రుణాలకు మాత్రం సున్నా వడ్డీ పథకం ను మాత్రం నామ మాత్రంగా అమలు చేస్తూ, పావలా వడ్డీ పథకంను ఎత్తి వేసిందన్నారు.తెలుగుదేశం హయాంలో మూడు లక్షల రుణానికి ఏడాదికి రూ.6వేలు వడ్డీ చెల్లిస్తే సరిపోయేదన్నారు.నేడు వైసిపి పాలనలో రూ.12వేలు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. .వైసిపి ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్రంలో రైతులు సగటు రుణభారం లో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నారన్నారు.దేశ వ్యాప్తంగా రైతు కుటుంబాల సగటు రుణభారం రూ.74,121 ఉంటే మన రాష్ట్ర రైతు కుటుంబాల సగటు రుణభారం రూ.2,45,554 గా ఉంది అంటే దేశ సగటు కంటే 221 శాతం అధికంగా ఉందన్నారు. మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకొనే జగన్ మోహన్ రెడ్డి పాలనలో మన రాష్ట్ర రైతులు సగటు రుణభారంలో దేశంలోనే ప్రథమ స్థానం, కౌలు రైతులు ఆత్మహత్యల్లో ద్వితీయ స్థానం, రైతుల ఆత్మహత్యల్లో తతీయ స్థానం. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోని రైతుల దుస్థితి ఏవిధంగా ఉందో అర్థం అవుతుందన్నారు.

మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

ఆలయ నిర్మాణానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పున: నిర్మాణంలో తమ వంతు సహాయ సహకారాన్ని పలువురు భక్తులు శుక్రవారం అందించారు. ఏడు గ్రాముల బంగారం రూ.30,232 నగదు దాతలు ఇచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆలయ పునర్నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందించారు. చుండూరి శ్రీనివాసాచారి భార్యనాగేశ్వరి ఒక గ్రామ బంగారం, 5116 రూపాయలు నగదు అందించగా కరేడు గ్రామానికి చెందిన బొడ్డు విజయరామిరెడ్డి భార్య జాలమ్మ రూ.25,116అందించారు. మరో భక్తుడు నాగినేని సాంబయ్య భార్య విజయలక్ష్మి ఒక గ్రామ బంగారానికి 6251 రూపాయలను అందజేశారు. ఆతుకూరి శ్రీనివాసరావు భార్య కనకవల్లి తాయారు ఒక గ్రామ బంగారం అందజేశారు. వెంకట తనిష్ అనే మరో భక్తుడు రెండు గ్రాములు బంగారానికి 12502 రూపాయల నగదును అందజేయగా కీర్తిశేషులు తలమంచి వెంకటయ్య సుబ్బులు జ్ఞాపకార్థం వారి కుమారుడు బ్రహ్మయ్య రెండు గ్రాముల బంగారానికి 12,502 రూపాయలను ఎమ్మెల్యే సమక్షంలో కమిటీ సభ్యులకు అందజేశారు.

దర్గా వద్ద పటిష్టమైన ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని బారాషాహీద్ దర్గాలో ఈ నెల 29 వ తేదీ నుంచి జరగనున్న రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ లతో కలసి బారా షాహీద్ దర్గాను సందర్శించి రొట్టెల పండుగ సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత దర్గా ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలను చేశారు. అనంతరం స్వర్ణాల చెరువు ఘాట్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మీడియాతో మాట్లాడుతూ, రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు.కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ రూప కుమార్, ఆర్‌డిఒ మలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలా దేవి, ఎస్ఇ సంపత్ కుమార్, ,రూరల్ తహాశీల్దార్ సుబ్బయ్య పాల్గొన్నారు



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

విప్రో కంపెనీకి ప్రకాశం విద్యార్థులు ఎంపిక

పజాశక్తి-కందుకూరు: విప్రో మల్టీ నేషనల్ కంపెనీ శుక్రవారం ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో (క్యాంపస్ ఇంటర్వ్యూలో) 20 మంది ఫైనలియర్ విద్యార్థులు ఎంఎస్‌సి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగాల నియామకంపై సంక్షోభం నెలకొన్న తరుణంలో రెండంకెల్లో విద్యార్థులు విప్రో లాంటి ఎం.ఎన్.సికి ఎంపిక కావడం యాజమాన్య కషి, విద్యార్థుల సమర్థతను చాటాయని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె విజయ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్ గూగుల్ కార్యాలయంలో ఉద్యోగాలు చేస్తారని వారు పేర్కొన్నారు. కరువు కాటకాలవేళ తరుణాన్ని కూడా అనుకూలంగా మలుచుకునే రైతాంగంలా, ఉద్యోగ సంక్షోభ సమయంలో ఎం.ఎన్.సి ఉద్యోగాలకు విద్యార్థులను ఎంపికయ్యేలా చేసిన కషిని కాలేజీ అధ్యాపక బందం హర్షం వ్యక్తం చేసింది. ఈ ప్రాంగణ నియామక కార్యక్రమాన్ని కంపెనీ హెచ్.ఆర్ కౌశిక్ ఆధ్వర్యంలో కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ శ్రీనివాస్‌తో పాటు కాలేజీ ప్లేస్మెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసరు ఎన్ మాధవరావు, జి. సురేష్ పాల్గొన్నారు.

పబ్లిక్ పార్కులో వనమహోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రపంచ ప్రకతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఐ.ఎ.ఎస్.ఆఫీసర్స్ వైఫ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గోమతి నగర్ లోని పబ్లిక్ పార్కులో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఐఎఎస్., జాయింట్ కలెక్టర్ రోణంకికూర్మనాథ్ సతీమణి సుమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్కులో పచ్చదనం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా ఐ.ఏ.ఎస్.ఓ.డబ్ల్యు అసోసియేషన్ సభ్యులు 200 మొక్కలను నాటి పర్యవేక్షణ బాధ్యతలను స్థానికులకు అప్పగించారు.

మెడికవర్‌లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు: మెడికవర్ వైద్యశాలలో వరల్డ్ హెపటైటీస్ డే ని పురస్కరించుకొని వైద్యులు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.రవీంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కాలంలో ఉన్న ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగ మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల గురౌతున్నాడని, ఇందులో హెపటైటీస్ వ్యాధి ప్రముఖమైందన్నారు.ఈ వ్యాధిచాలా ప్రమాదకం ైమెనదని, ఇది శరీరంలోని కాలేయం (లివర్)పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.ఈ వ్యాధి తీవ్రత సిర్రోసిస్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలో కాలేయం మార్పిడి చేయాల్సి వస్తుందన్నారు.వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కామెర్లు, రక్తం వాంతులు, విరోచనాలు, అలసట ఎక్కువగా ఉండటం, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి, క్రమ క్రమంగా బరువు తగ్గిపోవడం, కండరాలు, కీళ్ల నొప్పులు అధికంగా ఉండటం, జ్వరం, కాళ్ళ, పొట్టవాపు, చర్మం, కళ్లు పచ్చగా మారడం , నల్లరంగులో విరోచనాలు, పగలు నిద్ర, రాత్రుల్లో మెలకువగా ఉండటం ప్రధాన లక్షణాలన్నారు. ఈ వ్యాధి నివారణకు శాశ్వత చికిత్స లేదన్నారు.ప్రతేడాది పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉంటుందన్నారు.

డాక్టర్ రవీంద్రారెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-గుడ్లూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పోట్లూరు గ్రామంలో ఆయన శుక్రవారం ఇంటింటికి తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఎవరికీ ఏ పథకం రాకపోయినా సాంకేతిక లోపాన్ని సరిచేసి మంజూరు చేస్తామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆగస్టు ఒకటో తేదీ వరకు 11 రకాల సేవలకు సంబంధించి పత్రాలు ఎలాంటి రుసుం లేకుండా అందజేస్తామన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రసేన్, తహశీల్దార్ సూర్యనారాయణ సింగ్, జెడ్‌పిటిసి కె బాపిరెడ్డి, ఎంపీపీ పులి రమేష్, గ్రామ సర్పంచ్ పూసపాటి సుబ్బరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-ఉలవపాడు: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రావు, రమణయ్యలు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని పేర్కొన్నారు. మొక్కలు చెట్లు లేకపోవడం వల్ల ప్రకతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె సలీం బాషా, జనార్ధన, కరేడు, ఉలవపాడు ప్రధానోపా ధ్యాయులు శీను, ఆదిశేషయ్య ,తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి మోసం..!

రూ.100 ఈస్టాంప్ రూ.200 అమ్మకం

పజాశక్తి-కందుకూరు: రిజిస్ట్రేషన్‌లు చేసుకోవాలంటే ప్రజలకు ఆర్థిక భారంగా తయారైంది. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విధానాలలో రోజుకు ఒక మార్పు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కొత్తగా ఈ స్టాంపు ద్వారానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిబంధన విధించింది. ఈ స్టాంపులు దొరకడం కష్టంగా మారింది. పట్టణంలో ప్రయివేటు వ్యక్తులు ఈ స్టాంపులు విక్రయాలు జరిపి రెండు చేతుల డబ్బులను దండుకుంటున్నారు. ఈ స్టాంపులు ఒకే ఒక ప్రయివేటు వ్యక్తి వద్ద మాత్రమే దొరుకుతున్నాయి. దీనిని ఆసరాగా తీసుకొని డబ్బులు దండుకోవడం జరుగుతుంది. 100 రూపాయలు విలువచేసే ఈ స్టాంపును 200 రూపాయలు వంతున విక్రయిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఇష్టమైతే తీసుకోండి లేకపోతే లేదంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఈ స్టాంపు లేకుండా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయడానికి వీలుకాదు. ఈ స్టాంపులు ప్రతి జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి కిరణ్ ఇటీవల ప్రకటించారు. కత్రిమంగా కొరత సష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో ఆ వార్త పత్రికల్లో వచ్చింది. ఈ స్టాంపులు దొరకటం లేదనేది కందుకూరులో శుక్రవారం జరిగిన ఓ సంఘటన రుజువు చేస్తుంది. తలపనేని శ్రీనివాసరావు అనే ఉపాధ్యాయుడు రిజిస్ట్రేషన్ కోసం కందుకూరు సబ్ రిజిస్టర్ ఆఫీస్ కి వెళ్లాడు. ఈ స్టాంపు కావాలని చెప్పారు. స్టాంపు ఇవ్వమని కార్యాలయంలో అడిగితే తమ దగ్గర లేవు బయట ప్రయివేటు వ్యక్తులు అమ్ముతారు తెచ్చుకోమని అడ్రస్ చెప్పారు. తలపనేని శ్రీనివాసరావు వెళ్లాడు 100 రూపాయలు విలువచేసే ఈ స్టాంప్ ఇవ్వమని అడిగాడు. వంద రూపాయలు స్టాంప్ ఇచ్చి 200 రూపాయలు ఇవ్వమని ఆ ప్రైవేట్ వ్యక్తి చెప్పారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే అది అంతేనని సమాధానం చెప్పారు. వెంటనే సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేశాడు. ఇప్పటికే వివిధ రకాల ఫీజులు, రుసుములతో రిజిస్ట్రేషన్ చేసుకోవటం భారంగా మారింది. దానికి తోడు అదనపు ధరలకు ఈ స్టాంపులు కొనడం భారం అవుతుందని రిజిస్ట్రేషన్ చేసుకునే వాళ్ళు లబోదిబోమని తలబాదుకుంటున్నారు. దీనిని నివారాంచాల్సిన అధికారులే తమకేమీ పట్టదని చేతులెత్తేయడం విచిత్రంగా ఉంది.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు: విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ కందుకూరు డివిజన్ కార్యాలయం వద్ద శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈసందర్భంగా జేఏసి ఛైర్మన్ టివి కృష్ణారావు మాట్లాడుతూ 2022 పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జిపిఎఫ్ ి అమలు చేయాలని, జేఎల్ఎం గ్రేడ్ 2 లను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. జేఎల్ఎం గ్రేడ్ 2 కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని కోరారు.ఏక సభ్య కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరారు. ఎస్పీలు పీపిలు లేకుండా అందరికీ ఒకే మాస్టర్ స్కేల్ ఇవ్వాలని కోరారు. పరిమితి లేని పూర్తి వైద్య సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక కేడర్లలో రిక్రూట్మెంట్ జరగాలన్నారు. ప్రస్తుత ఉద్యోగులపై ఉన్న పని భారాన్ని తగ్గించాలన్నారు. ఖాళీ పోస్టులు భర్తీ చేసే వరకు ఎస్‌ఓపి నార్మల్ ఆపాలన్నారు. అన్ని రకాల సామగ్రి సమకూర్చే వరకు ఎస్‌ఓపి నార్మల్ ఆపాలన్నారు. కొత్త జిల్లాల్లో కొత్త పోస్టులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరారు. కొత్త విధివిధానాలను ఉపసంహరించుకోవాలని ధర్నా సందర్భంగా నాయకులు కోరారు. సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు అంచెలంచెలుగా జరిగే ఆందోళన కార్యక్రమాలలో విద్యుత్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ టీవీ కష్ణారావు, కన్వీనర్ ఎస్.బాలయ్య, కో-కన్వీనర్ టి.మధుబాబు, కో ఛైర్మన్ పిఎం రాఘవేంద్రరావు, వైస్ ఛైర్మన్ సిహెచ్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న దృశ్యం

29,30తేదీల్లో శిక్షణ తరగతులు

పజాశక్తి-కందుకూరు: సిపిఎం వలేటివారిపాలెం, ఉలవపాడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం కందుకూరు సుందరయ్య భవన్ లో మాదాల రమణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాల సిపిఎం ఇన్‌ఛార్జి జీవీబీకుమార్ మాట్లాడుతూ ఈనెల 29,30 తేదీలలో కందుకూరు నియోజకవర్గ సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు కందుకూరు లోని సుందరయ్య భవన్ లో జరుగుతాయని తెలిపారు. సమావేశంలో సిపిఎం ఉలవపాడు మండల నాయకులు ఎస్.డి. గౌస్ బాషా, వలేటివారి పాలెం మండల నాయకులు దువ్వూరి జాన్, సాదు చెన్నకేశవులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తా..

- మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి శాసనసభ్యునిగా పోటీ చేస్తానని అల్లూరు నియోజకవర్గ మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్లూరులోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో పోటీ తప్పనిసరిగా చేస్తానని, ఏ పార్టీ తరఫున పోటీ చేస్తానేది ప్రజల నిర్ణయం మీదే ఆధారపడి ఉంటుందని తెలిపారు. విష్ణు శంకరాపురంలో గ్రామంలో తిరిగి ప్రజల సహకారాన్ని తీసుకుంటున్నా మని గత కొన్ని రోజులుగా ఆరోగ్యం సరిగ్గా లేనందువల్ల విశ్రాంతి తీసుకున్నామని, ఆరోగ్యం సహకరించినందు వల్ల తిరిగి ప్రారంభించేందుకు అభిమానులు, కార్యకర్తలతో మాట్లాడి తిరిగి విష్ణు శంకరాపురాన్ని మొదలుపెట్టి ప్రజల్లోకి వెళ్తానన్నారు. కార్యక్రమంలో కృష్ణంరాజు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలను అరికట్టాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలో అక్రమంగా తరలిస్తున్న మట్టి తవ్వకాలను అరికట్టాలని జిల్లా పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు గుడి హరి కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇందుకూరుపేట డిప్యూటీ తహశీల్దార్ బషీర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలుమార్లు పత్రికల్లో అక్రమ మట్టి తవ్వకాలపై కథనాలు వచ్చిన అధికారులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాత్రింబవళ్లు ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తుంటే ఏ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో గోరే.చంద్రశేఖర్ 15వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వృత్తి రీత్యా విదేశాల్లో ఉంటున్న వారి అక్కయ్య, బావ వాకాటి మహేంద్ర- శ్రీదేవి దంపతులు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా బుడంగుంట గిరిజన ప్రాంతంలోని భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ వాకాటి మహేంద్ర- శ్రీదేవిలు వృత్తి రీత్యా విదేశాల్లో ఉన్నా కూడా తాము పుట్టిన గడ్డపై ఉన్న అభిమానంతో సంయుక్త సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలకు తమవంతు సాయం అందిస్తూ తోడ్పాటునిస్తున్నారని తెలిపారు.

గిరిజనులకు తాగునీరు అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ 5వవార్డు జొన్నాదులగుంట ఎస్‌టి కాలనీలోని తాగునీటి సమస్య గురించి టిడిపి 5వ వార్డు అధ్యక్షులు విలేకరి శ్రీనివాసులు కావలి నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మాలేపాటి వెంటనే వాటర్ ట్యాంకర్లను పంపి, ప్రజల దాహార్తిని తీర్చారు. స్థానిక టిడిపి నాయకులు పాలకుర్తి మహేష్, వసంత్ కుమార్, మొగిలి ఆకాష్, పాలకీర్తి దుర్గాప్రసాద్, పాలకీర్తి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

'మహాశక్తి టీం' పర్యటన

ప్రజాశక్తి-కావలిరూరల్ : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు మహాశక్తి మహిళ టీం శుక్రవారం రూరల్ మండలంలోని గౌరవరం గ్రామ పంచాయతీలో పర్యటించారు. మహిళలు గ్రామంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో మహిళలకు ఉన్న సౌలభ్యాలను అందరికీ అర్థమయ్యేలా వివరించారు. టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, గొల్ల అమర జ్యోతి, కొల్లూరు అశ్విని, రాపూరి రాధమ్మ, కట్టమూరు శ్రీదేవి, తోముల అనురాధ, కార్యకర్తలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్లు ఢీకొని ఒకరు మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని నార్త్ కొండాయపాలెం పంచాయతీలో శుక్రవారం చోటుచేసుకుంది. కాలే వెంకటేశ్వర్లు (32) చిందే ప్రతాప్ (30) మోటార్ సైకిల్‌పై పెద్దిరెడ్డిపల్లి నుండి ఒకరు ఎదురుగా మరొకరు నార్త్ కొండాయపాలెం నుండి పెద్దిరెడ్డిపల్లికి వెళ్తు గురువారం రాత్రి ఒకరినొకరు ఢీకొని కాలే వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన చిందే ప్రతాప్‌ను బంధువులు ప్రకాశం జిల్లా ఒంగోలుకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడిద్దరూ ఒకే పంచాయతీ కావడం వల్ల నార్త్ కొండాయపాలెం ధర్వదరంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతులకు భార్య ఇద్దరిసి పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిరిబాబు పరిశీలించారు. ఆయనతోబాటు వరికుంటపాడు ఎస్‌ఐ విజయ్ శ్రీనివాస్, ఉదయగిరి ఎస్‌ఐ ఇంద్రసేన రెడ్డి ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మానసిక సమస్యల నివారణపై సదస్సు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని వేంపాడు గ్రామంలో శుక్రవారం మానసిక సమస్యలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు క్రిస్టినా మాట్లాడుతూ మానసిక వ్యాధిగ్రస్తులు తరచూ వైద్యం సలహాలు పాటిస్తూ వ్యాధిని నయం చేసుకోవచ్చన్నారు. అనంతరం మానసిక వ్యాధిగ్రస్తులకు పరీక్షించి సూచనలు సలహాలు మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కె.రేవతి, కె.జానకి, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

హామీని మరచిన ప్రధాని

ప్రజాశక్తి-కావలి : ఎస్‌సి వర్గీకరణ చేస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన నరేంద్రమోదీ, జగన్మోహన్ రెడ్డి మాదిగలను మోసం చేశారన్నారు. ఎంఆర్‌పిఎస్ కావలి నియోజకవర్గ కన్వీనర్ ఏసు మాదిగ, ఎంఆర్‌పిఎస్ టౌన్ ప్రెసిడెంట్ చేవూరి కిరణ్ కుమార్, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు చేవూరి వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ శనివారం రాజావారిచింతలపాలెంలో సన్నాహక సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సన్నాహక సభకు ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పాల్గొని దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈ సన్నాహక సభకు ఎంఆర్‌పిఎస్ నేతలు, ఎంఎస్‌పి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు మాదిగ సోదరులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు శివయ్య మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ కొనిజేటి రామ్మోహన్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు మనోహర్ మాదిగ పాల్గొన్నారు.

ఊపిరి ఉన్నంత వరకూ వైసిపితోనే..

- పాపిరెడ్డిపాలెం సర్పంచ్ కమరు వెంకట సుబ్బయ్య

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఊపిరి ఉన్నంత వరకు తాను వైసిపిలోనే కొనసాగుతానని పాపిరెడ్డిపాలెం సర్పంచ్ కమరు వెంకట సుబ్బయ్య స్పష్టం చేశారు. తాను సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు కావాలనే మేరకే తాను సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు వచ్చిన ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా పంచాయతీ పై పెత్తనాన్ని తాను టిడిపి నాయకులకు అప్పగించడం సత్యదూరమన్నారు. తన ఉనికి గిట్టని వారు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇటువంటి "తాటాకు చప్పుళ్ల"కు తాను బెదిరిపోనన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహాయ సహకారాలతో పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి, తద్వారా గ్రామస్థుల్లో తనకు వస్తున్న మంచి పేరు చూసి గిట్టని వారు ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా ప్రతిపక్ష టిడిపి నాయకులు తనపై బురద చల్లేందుకు ఇటు వంటి ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా పంచాయతీ అభివృద్ధి పనుల్లో తనకు సహకరి స్తున్న రాధయ్య టిడిపి సానుభూతిపరుడు కాదని, కరుడుగట్టిన వైసిపి అభిమాని అని తెలిపారు. తాను ఎప్పటికీ వైసిపి పార్టీ మారే బోనని, ఊపిరి ఉన్నంత వరకు వైసిపిలో ఉంటానని స్పష్టం చేశారు. పార్టీ మారతానని జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. పార్టీ కన్నా మంత్రి గోవర్ధన్ రెడ్డి తనకు ముఖ్యమన్నారు. తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు మంత్రి గోవర్ధన్ రెడ్డి అనుచరుడిగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి, సచివాలయాల జిల్లా అధ్యక్షుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జ్, సర్పంచ్ తలమంచి సురేంద్ర బాబు మాట్లాడుతూ పార్టీలో సమస్యలు సర్వ సాధారణమని, ఇవి అన్ని పార్టీల్లో ఉంటున్నాయని, విమర్శలు పట్టించుకోకుండా పంచాయతీ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, మిగిలిన వాటిని పట్టించుకోవద్దని మంత్రి గోవర్ధన్ రెడ్డి సూచించారని సూచించారు.

టోర్నమెంట్ బేస్ ట్రైనింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-పొదలకూరు : పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యామందిర్‌లో శుక్రవారం టోర్నమెంట్ బేస్ ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను సంసిద్ధులను చేసేలా ఆటలలో శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు జోన్ లెవెల్, డిస్ట్రిక్ట్ లెవెల్, స్టేట్ లెవెల్‌లో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు, మర్రిపాడు, నందవరం గ్రామాలలో మొహర్రం వేడుకలను గ్రామస్తులంతా కలిసి ఎంతో ఘనంగా నిర్వహించారు. మేళతాళాలతో గ్రామంలో పీర్లను ఊరేగించారు. ముస్లిం సోదరులందరూ ఏక తాటిపై నిలబడి ఎంతో ఘనంగా పీర్ల పండుగ వేడుకలను నిర్వహిస్తున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని అశ్వినిపురం గ్రామంలో పీర్ల పండుగను కుల మతాలకతీతంగా శుక్రవారం నిర్వహించారు. నిర్వాహకులు షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ అన్నదానం నిర్వహించామన్నారు. కమిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, కమిటీ సభ్యులు షేక్ అనీఫ్, షేక్ రసూల్, షేక్ ఇమామ్ ఖాసిం, ఖాజావలి తదితరులున్నారు.

ఎంజిఆర్ బస్టాండ్‌లో మెరుగైన వసతులు

- ఎసి బస్సులను ప్రారంభించిన ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంగా అన్ని గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా మాజీమంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరున నిర్మించిన ఎంజిఆర్ మున్సిపల్ బస్ టెర్మినల్ ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అన్ని వసతులు సమకూర్చినట్లు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని ఎంజిఆర్ మున్సిపల్ బస్ టెర్మినల్ నుండి హైదరాబాద్, బెంగళూరులకు నూతనంగా మంజూరు చేసిన నాలుగు ఇంద్రా ఎసి సర్వీసులను ఆయన ఆర్‌టిసి రీజనల్ మేనేజర్, ఆత్మకూరు ఆర్‌డిఒ, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ బస్టాండ్‌ను పరిశీలించి ఆర్‌టిసి అధికారులకు పలు సూచనలు అందజేశారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన బస్సు సర్వీసులను ఆయన స్వయంగా పరిశీలించి డ్రైవర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలో అందరికీ ఉపయోగపడే విధంగా ఎంజిఆర్ ఫౌండేషన్ నిధులతో ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ఈ బస్టాండ్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ బస్టాండ్‌కు ప్రతిరోజు 70 వరకు బస్సులు వస్తున్నాయని, 10 వేల మంది ప్రయాణీకులు బస్టాండ్ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. గతంలో ఆత్మకూరు పట్టణంలోనికి రాకుండా బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లిపోయిన అన్ని బస్సులు ప్రస్తుతం ఆత్మకూరులోకి వచ్చే విధంగా ఆర్‌టిసి జిల్లా స్థాయి అధికారులను కోరామని, బస్సులు ఆత్మకూరుకు వచ్చి వెళ్తాయని తెలిపారు. బస్టాండ్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపె విశ్వరూప్‌ను వైజాగ్, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు ఈ బస్టాండ్ నుంచి బస్సులు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం హైదరా బాద్, బెంగళూరులకు ఎసి బస్సులను ఏర్పాటు చేశారని, ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నామన్నారు. రానున్న రోజుల్లో ఓల్వా బస్సులు కూడా కోరి ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఎడిఎఫ్ ద్వారా పలు మండలాల్లో బస్టాండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నామని, సంగం, మర్రిపాడు, చేజర్ల, ఎఎస్‌పేట మండలాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఇంద్రా ఎసి బస్సులో అధికారులు, ప్రజాప్రతి నిధులు, నాయకులతో కలిసి పర్యటించిన ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధునాతన సౌకర్యాలు ఉన్న బస్సులు ఆత్మకూరుకు కేటాయించడంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపె విశ్వరూప్‌కు ఫోన్ చేసి స్వయంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కరుణ కుమారి, కమిషనర్ బి.నాగేశ్వరరావు, డిపిటిఒ వెంకట శేషయ్య, డిప్యూటీ సిపిఎం చిరంజీవి, డిఎం కరీమున్నీసా, అసిస్టెంట్ మేనేజర్ కల్పన, మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్ కుమార్, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, ఐ.వి.రమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు సయ్యద్ జమీర్, కొప్పోలు చిన్నపరెడ్డి, తదితరులున్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, శాంతిని నెలకొల్పాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహనా బేగం తెలిపారు. శుక్రవారం బాలాజీ నగర్‌లోని సిపిఎం కార్యాలయం నుంచి పూలే బొమ్మ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్‌లో రెండు తెగల మధ్య కొన్ని నెల నుంచి పెద్ద ఎత్తున ఘర్షణలు జరుగుతున్నాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం అక్కడ ఘర్షణలు నివారించకుండా పెంచే ప్రయత్నం చేయడం చాలా దారుణమన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారాలకు పాల్పడి అతికిరాతకంగా చంపుతున్నారని తెలిపారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం కనీసం నోరు మెదపడం లేదన్నారు. అక్కడి ముఖ్యమంత్రి వీరేన్ సింగ్ అక్కడ జరిగే దారుణాలు బయట ప్రపంచానికి తెలియకుండా ఇది మామూలు విషయమే అని చెప్పడం, ఇంటర్నెట్‌ను బంద్ చేయడం సిగ్గుచేటైన విషయమన్నారు. రాష్ట్రపతి గిరిజన మహిళ అయినా ద్రౌపది ముర్ము జరుగుతున్న హింసపై ఇప్పటికైనా స్పందించాలని దోషులను వెంటనే చట్టాని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ యూనియన్ డిమాండ్ చేస్తూ పూలే బొమ్మ సెంటర్లో నిరసన ర్యాలీని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వర రావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎ.కామాక్షి, బి. రజని, నాయకులు మల్లమ్మ, శైలజ, భాగ్యలక్ష్మి, రమా దేవి, శ్యామల, లక్ష్మీ ప్రసన్న, చల్లారమ్మ, కళ్యాణి, ఉమ, కల్పన,హేమ తదితరులున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ గిరిజనులపై దాడులు చేయిస్తూ మహిళలను వివస్త్రను చేసి ఊరేగించి సామూహిక అత్యాచారానికి పాల్పడడం దారుణమని మండల కేంద్రంలో శుక్రవారం ఐద్వా, సిపిఎం, సిఐటియు నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యామలమ్మ, మాలి ప్రమీల మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరుగకుండా తక్షణమే నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా గ్రామ కార్యదర్శి ఖాసింబీ, తదితరులు పాల్గొన్నారు.

మనసున్న నేత సిఎం జగన్ : వేమిరెడ్డి

ప్రజాశక్తి-కొడవలూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనస్సున్న మంచి నేత అని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. మండలంలోని గడపగడపకు మన ప్రభుత్వం పూర్తి చేసుకున్న సందర్భంగా కమపాలనలో శుక్రవారం విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ వ్యతిరేక మీడియా సిఎం జగన్మోహన్ రెడ్డిని మరోరకంగా చూపుతోందని. అలాంటివి నమ్మాల్సిన అవసరం లేదన్నారు. స్వయంగా తాను ముఖ్యమంత్రి మంచి తనాన్ని అనేక సందర్భాలలో చూడడం జరిగిందన్నారు. వెన్నలాంటి మనస్తత్వం కలిగిన ముఖ్యమంత్రిపై మరో రకంగా జరిగే ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలలో తాను లోకసభకు పోటీ చేయాలని ముఖ్యమంత్రి కోరారని, అందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. జిల్లాలోనే సీనియర్ ఎంఎల్‌ఎగా ఉన్న నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని మళ్లీ ఎంఎల్‌ఎగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. అనంతరం మండలంలో గడప గడప విజయవంతానికి సహకరించిన అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు వలంటీర్లు సచివాలయ ఉద్యోగులు మీడియా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీధి చలపతిరావు, రాష్ట్ర పశుగణాభివృద్ధి చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తొట్టెంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జిల్లా యువజన విభాగం నేత రూప్‌కుమార్ యాదవ్, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ పి.సుబ్రహ్మణ్యం, ఎంపిపి జి.జ్యోతి, మండల కన్వీనర్లు గంధం వెంకట శేషయ్య, మావులూరు శ్రీనివాసులు రెడ్డి, సతీష్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కాటంరెడ్డి నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ వృత్తి విద్య కోర్సులు పూర్తి చేసుకొన్న మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. శుక్రవారం వింజ మూరు మండలంలో మహిళలు తమ స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కాకర్ల ట్రస్ట్ సహకారంతో వృత్తి విద్యా కోర్సులుగా ఉచితంగా టైలరింగ్ శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు అలాగే బ్యూటీషియన్ కోర్సు శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్న 20 మంది మహిళలకు కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రశంశా పత్రాలను అందజేశారు. అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అక్కడ అందుతున్న సేవలను ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు. రవి స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు మొదటి బహుమతిగా మోక్షజ్ఞకి రూ.5వేలు, మరో పదిమందికి రూ.వెయ్యి చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. అదేగ్రామంలో పక్షవాతంతో బాధ పడుతున్న కోకంటి సుబ్రమణ్యంకు రూ.5వేలు అందజేశారు. ట్రస్ట్ సిఇఒ కాకర్ల వెంకట్, బయ్యపురెడ్డి రామ్‌కోటారెడ్డి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 7న విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీఅంకమ్మ విగ్రహ ప్రతిష్టమహోత్సవం సెప్టెంబర్ 7వ తేదీ ముహుర్తం నిర్ణయించారు. పట్టణంలో ప్రతిష్టాత్మకంగా కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల పర్యవేక్షణలో భక్తుల సహాయ సహకారాలతో నిర్మితమవుతున్న ఆలయ పునర్నిర్మాణం పూర్తిచేసుకుని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముహూర్తం ఖరారైంది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

ఆర్‌టిసికి సిఎం ఆర్థిక సహకారం

మాట్లాడుతున్న ఎ రాజారెడ్డి

ప్రజాశక్తి-కావలి

ప్రజా రవాణా సంస్థ ఎపిఎస్ ఆర్‌టిసికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సహకారం, దేశంలోని ఏ ముఖ్యమంత్రి అందించలేదని ఎపిఎస్ ఆర్‌టిసి బోర్డు డైరెక్టర్ ఎ.రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన కావలి డిపోను సందర్శించి అధికారులను, ఉద్యోగులను కలసి, డిపో అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ తాను 52 సంవత్సరాలుగా ఆర్‌టిసి మనుగడ కొరకు, కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు, ఆందోళనలు చేసానన్నారు. తన సీనియారిటీని పరిగణలోకి తీసుకుని తనను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన బోర్డు డైరెక్టర్‌గా నియమించిందన్నారు. గత ప్రభుత్వాలు, ముఖ్యంగా చంద్రబాబు ప్రభుత్వం ఆర్‌టిసిని పన్నుల రూపంలో లూటి చేయడమే కాకుండా, ఇవ్వాల్సిన రాయితీ బాకీలను ఇవ్వకుండా అప్పుల ఊబిలోకి తోసిందన్నారు. 2004 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆర్‌టిసికి విధించిన పన్నులను సగానికి సగం తగ్గించడంతో పాటు, రాయితీ బాకీలను ఎప్పటికప్పుడు చెల్లిస్తూ, సాలీన రూ.500 కోట్లు ఆర్థిక ప్రయోజనాలు కల్పించి, ఆర్‌టిసి మనుగడను కాపాడారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన వాగ్దానం మేరకు మొదటి కేబినెట్ సమావేశంలోనే ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు, వారి జీతాలు ప్రతినెలా రూ.330 కోట్లు ప్రభుత్వ ఖజానా నుండి చెల్లిస్తున్నారని తెలిపారు. అంతేకాక 2011 నుండి చనిపోయిన ఉద్యోగుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తూ 2281 కారుణ్య నియామకాలు చేసి, వారి కుటుంబాలకు భరోసా ఇచ్చారన్నారు. 1026 మందికి ఆగస్టు నెలలో ప్రమోషన్లు ఇవ్వనున్నారని, 2024 సంవత్సరంలో పదవీ విరమణ చేసినవారి స్థానంలో అన్నీ కేటగిరిలలో ఖాళీలను భర్తీ చేయడానికి నియామకాలను చేపట్టాలని తమ బోర్డు సమావేశంలో నిర్ణయించామని ఆయన వివరించారు. ఆర్‌టిసి రోజువారీ ఆదాయాన్ని గత ప్రభుత్వాలు మిగిల్చిన అప్పులు తీర్చడానికి, కొత్త బస్సుల కొనుగోలుకు వినియోగిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రూ.2500 కోట్ల అప్పులు తీర్చబడ్డాయాని, 100 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి, తిరుమలలో వినియోగిస్తున్నారని, మరో 1500 కొత్త బస్సులు కొంటున్నారని తెలిపారు. కార్గో సేవల అభివృద్ధికి కూడా బోర్డు మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ విధంగా దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రభుత్వ రంగ రవాణా సంస్థకు చేయూత ఇవ్వలేదని, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, కావున ఆర్‌టిసి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి అధికారులు, ఉద్యోగ సంఘ నాయకులు బోర్డు డైరెక్టర్ రాజారెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవిఆర్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఖాజా మొహిద్దీన్, డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) ఎం.రమేష్ బాబు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, కార్మిక నాయకులు మస్తాన్, సి.హెచ్.వెంకటేశ్వర్లు, కరీం, తదితరులున్నారు.

విజయవంతంగా వెయ్యి ఆపరేషన్లు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు మాగుంట లే అవుట్ పి.వి.ఆర్ కల్యాణ మండపం ఎదురుగా నిర్మించిన ఎనెల్ హాస్పిటల్‌లో గుండెకు సంబంధించిన 1000 ఆపరేషన్స్ విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ కార్డియాలాజిస్ట్ డాక్టర్ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, గవర్నమెంట్ సౌకర్యాలు లేనప్పటికీ, సామాన్యులకు అందుబాటులో అతి తక్కువ ధరలో 1000 ఆపరేషన్స్ ఈ హాస్పిటల్‌లో నిర్వహించడం చాల సంతోషాన్ని ఇచ్చిందని తెలియపరిచారు. అదేవిధంగా చైర్మన్ దశరథ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విజయవంతంగా చేయడమే కాకుండా తక్కువ ధరలకే అనేక నూతన చికిత్స విధానాన్ని గుండెకు సంబంధించి డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని కూడా తెలియజేశారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రణీత్, హాస్పిటల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, పేరా మెడికల్ స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.

తనగోడు వెళ్లబోసుకుంటున్న సర్పంచ్ లక్ష్మమ్మ

నిధుల్లేక అవస్థలు

ప్రజాశక్తి-నెల్లూరు

పంచాయతీలో వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకమైన నిధులు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు నెల్లూరు రూరల్ మండలంలోని కొత్తవెల్లంటి పంచాయతీ సర్పంచ్ లక్ష్మమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గ్రామంలో వీధి దీపాలకు తమకు ప్రత్యేకమైన నిధులు ప్రభుత్వం కేటాయించలేదన్నారు. అయినా తమ సొంత ఖర్చులతో ఆ సమస్యను పరిష్కరిస్తున్నా మన్నారు. ఈ మధ్య కాలంలో గ్రామంలో వీధిదీపాలు లేకపోవడంతో బంగారాన్ని కుదువపెట్టి లైట్లు, ఇతర కరెంటు సామగ్రిని తీసుకొచ్చినట్లు తెలిపారు. అనంతరం వర్షాలు పడడంతో ఆ పని కాస్త ఆలస్యమైందన్నారు. కానీ గ్రామంలో ఓ వ్యక్తి తన ఇంటి ముందు లైట్లు వేయలేదని, తనకు రెండు వరికోత మిషన్లు ఉన్నాయని, అందులో వస్తు వులు పోయాయని అందుకు కారణం తానేనని దుర్భాష లాడినట్లు ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు.

30న సిఐటియు వర్క్‌షాప్

ప్రజాశక్తి-ఉదయగిరి : 30వ తేదీన జరిగే సిఐటియు వర్క్ షాప్‌ను అన్ని రంగాల అధ్యక్ష కార్య దర్శులు పాల్గొని విజయ వంతం చేయాలని సిఐ టియు కార్యదర్శి గడ్డం నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుంద రయ్య భవనం పక్కన క్రిసెంట్ స్కూల్లో జరిగే సిఐటియు వర్క్ షాప్‌కు ముఖ్య అతిథులుగా సిఐటి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, అజయ్ కుమార్ పాల్గొంటారన్నారు. వర్క్‌షాప్‌కు సిఐటియులోని అన్ని రంగాల అధ్యక్ష కార్యదర్శులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలన్నారు.

అరుణాచలంకు ప్రత్యేక సర్వీస్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆగస్టు 1వ తేదీ పౌర్ణమి సందర్భంగా జూలై 31వ తేదీ ఉదయం 8 గంటలకు ఆత్మకూరు నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు (సర్వీస్ నెంబర్ 94320)ను ఏర్పాటు చేసినట్లు ఆత్మకూరు డిపో మేనేజర్ కరీమున్నిసా తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్స్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. పూర్తి సమాచారం కోసం 9959225645, 9966009395, 8555929504 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రకతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అదానీ కష్ణపట్నం పోర్ట్ సిఓఓ సంజయ్ కొత్త వెల్లడించారు. శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పోర్ట్ పరిపాలన భవనంలో ఉద్యోగులకు మొక్కలను పంపిణీ చేశారు. మానవ జీవన విధానం ప్రకృతితో ముడిపడి ఉండాన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణ కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గణేష్ శర్మ, హెచ్‌ఒడిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి సచివాలయం జెసిఎస్ కన్వీనర్ కల్లూరి కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శకునాలపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకొని నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కరీముల్లా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్, తేజ సచివాలయం సిబ్బంది, విఆర్‌ఏ దుగ్గయ్య, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపిడిఒ భాస్కర్, కస్తూర్బా బాలికల విద్యాలయం ఆవరణంలో ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మమ్మ మొక్కలు నాటారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి సి.శ్రీనివాసులు, ఎపిఒ వెంకట నారాయణ, కార్యాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సమాజంలో ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత అని లోక్‌అదాలత్ సభ్యులు మాలకొండారెడ్డి పేర్కొన్నారు. ముసునూరులోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సును నిర్వహించినారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాలకొండారెడ్డి మాట్లాడుతూ "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అని ప్రతి విద్యార్థి మొక్కలు విరివిగా నాటి వృక్ష సంపదను కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్, జి.సుజాత అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి పేర్కొన్నారు. ఆత్మకూరు పురపాలక పరిధిలోని ఎంపిసి కార్యాలయం ఆవరణంలో శుక్రవారం వనమహోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆర్‌డిఒ కరుణకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మలతో కలిసి ఆమె మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. తహశీల్దార్ లక్ష్మీ నరసింహ, ఎఎంసి కార్యదర్శి కృష్ణ ప్రసాద్, మెప్మా భారతి, అధికారులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, నాయకులు గండూరి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా, వార్డ్ మెంబర్ బొంత సుధీర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కిషోర్, పెండ్లి శ్రీను, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : పచ్చదనంతోనే పరిపూర్ణత సాధ్యమవుతుందని ఎంపిపి ఉప్పల స్వర్ణలత పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలో గ్రీన్ ఎపి కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఎంపీడీఓ కన్నం హేమలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ స్వర్ణలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు, ప్రయివేట్ సంస్థల సారథ్యం మొక్కలు నాటే కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగుతోందన్నారు. మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ఈదూరు రామాచార్యులు, ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులున్నారు.

నవరత్నాలతో ఆర్థిక చేయూత



కరపత్రాలు అందజేస్తున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా చేయూతనందిస్తు న్నారని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 17, 19, 20 వార్డులలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతిగడపకు వెళ్లిన ఎంఎల్‌ఎ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి అందచేసిన సంక్షేమ పథకాలను తెలిపే కరపత్రాలను వారికి అందజేశారు. అనంతరం పలువురి సమస్యలను ఏమైనాఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. వార్డుల పరిధిలో పలు ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణాలు కావాలని ప్రజలు కోరడంతో వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని, ఇలా అన్ని పథకాలు పొంది అభివృద్ధి చెందుతున్న కుటుంబాలను చూస్తే ఆయన పథకాలు ఫలితాలను ఇస్తున్నాయని స్పష్టమవుతుందని వివరించారు. 19, 17 వార్డులలో ఎంఎల్‌ఎ గడపగడపకు పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 17వ వార్డులో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎ ఆ వార్డు ముస్లిం యువతకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్‌ను యువత క్రికెట్ కిట్ అందచేయాలని కోరడంతో ఆయన స్వంత నిధులతో క్రికెట్‌ను తెప్పించి యువతకు అందజేశారు. ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించాలనే పేరుతో ఆడుదాం ఆంధ్రా లక్ష్యంతో 45రోజుల పాటు క్రీడలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సచివాలయాల ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి హెచ్ ఆదిశేషయ్య, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, ఐవి రమణారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్య నాయుడు, కొండ స్వరూప రాణి, మహబూబ్ బాషా, పొడమేకల పెంచలయ్య, ఎస్‌సిసెల్ అధ్యక్షులు కొండ వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్, కొప్పోలు చిన్నపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.